**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.07-09-2018.**

# <u>జాతీయ స్థాయి పరుగు పోటీల్లో పతకాలు సాధించిన హెడ్‌కానిస్టేబుల్‌ను అభినందించిన నగర పోలీస్ కమీషనర్</u>

కృషి, దీక్ష, పట్టుదల మరియు ప్రోత్సాహంతో పలు పరుగు పోటీల్లో పాల్గొని తనదైన శైలిలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి నుండి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో విజయాలు సాధించి పోలీస్ శాఖ గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడింప చేసేలా గుర్తింపు తెచ్చిన విజయవాడ సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీ జి.శ్రీనివాస నాయక్ (నెం.433)ను విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు అభినందించి, ఐర్లాండ్ దేశంలో జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు ప్రోత్సాహ సహాయాన్ని అందించడం జరిగింది.

సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ జి.శ్రీనివాస నాయక్ 1995లో పోలీస్ శాఖలో చేరడం జరిగింది. మొదటి నుండి పరుగు పట్ల ఆసక్తితో పలు పోటీల్లో పాల్గొని విజయాలు సాధించి పతకాలు, ప్రసంశలు, నగదు రివార్డులు అందుకున్నాడు. శ్రీనివాస నాయక్ రాష్ట్ర, జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం గర్వించదగ్గ పరిణామం.

ఈ నేపథ్యంలో పూనేలో జరిగిన జాతీయ స్థాయి ఎం.పి.ఎఫ్.ఐ. 1వ లేసర్ రన్-2018 పోటీల్లో పాల్గొని మొదటి స్థానంలో రాణించి విజయం సాధించి, తద్వారా ఐర్లాండ్ దేశంలో జరుగుబోయే అంతర్జాతీయ పోటీలకు ఎంపికవడం జరిగింది. ఈ సందర్భంగా మునుముందు ఇదేస్ఫూర్తితో పరుగు పోటీల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి మరియు విజయవాడ నగర పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు అభినందించడంతో పాటు ఐర్లాండ్ దేశంలో ది.28.09.2018 నుండి ది.30.09.2018 వరకు జరుగబోయే ప్రపంచ ఛాంపియన్‌షిప్ (లేసర్ రన్ & షూటింగ్) పోటీల్లో పాల్గొనేందుకు శ్రీనివాస్ నాయక్‌కు ప్రోత్సాహక సహాయాన్ని అందించడం జరిగింది.

కార్యక్రమంలో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ విజయవాడ పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

---xx---